మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



ఆకలి కేకల నుండి

# అన్నపూర్ణగా అవతరించిన తెలంగాణ రాష్ట్రం

- కేసీఆర్ సంక్షేమ పథకాలతో ప్రజల్లో పెరిగిన ఆత్మవిశ్వాసం
- తెలంగాణ సాధించాక ఏమొచ్చిందో ప్రజలకు వివరించేందుకే ఆత్మీయ సమ్మేళనాలు
- తెలంగాణలో పండించిన వరి ధాన్యం కొనలేక చేతులెత్తేసిన కేంద్రం..
- బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కారెంటు, సాగు నీటికి కటకటాలు..
- తెలంగాణ వ్యవసాయం దేశానికే తలమానికం
- కొత్తకోట ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ఆల, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



కొత్తకోటలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మార్చి 26 ప్రభాతవార్త:** ఉద్యమనేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ఆకలికేకల నుండి అన్నపూర్ణ తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గ కొత్తకోట మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభకు ఎమ్మెల్యే ఆల, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలను ఉద్దేశిస్తూ ప్రసగింస్తూ రాష్ట్రంలో కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో తెలంగాణ ప్రజలకు ఆత్మవిశ్వాసం పెరిగిందని, తెలంగాణ రాష్ట్రం సాధించాక ఏ అభివృదినద సాధించామో ప్రజలకు వివరించేందుకు ఆత్మీయ సమ్మేళన సభలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం పండించిన వరి ధాన్యాన్ని కొనడానికి కేంద్ర ప్రభుత్వానికి చేతకాక చేతులెత్తేసిందని వారు మండిపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కరెంటు, సాగు నీటికి అక్కడి రైతాంగం ఎన్నో ఇబ్బందులకు గురి అవుతుందని వారు పేర్కొన్నారు. ఆసరా తో వృద్దులకు, రైతు బంధు,రైతు భీమాతో రైతాంగానికి,కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ తో ఆడబిడ్డలకు, కేసీఆర్ కిట్, అమ్మఒడి తో గర్భవతులకు, సన్నబియ్యం అన్నంతో గురుకుల పాఠశాలల విద్యార్థులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఆత్మవిశ్వాసం పెరిగిందని అన్నారు. తెలంగాణ ఏ పథకం అమలు చేసిన ప్రజలకు భరోసాను, ధైర్యాన్ని నింపేందుకేననిప్రజలు ఆశించిందాని కన్నా, ఊహించిన దాని కన్నా ఎక్కువ అభి4వృద్ధి చేసి చూయించామని గతంలో ఎమ్మెల్యేలు అంటే 5ఏళ్లకు ఒక్కసారి ప్రజల ముందుకు వచ్చేవారని, తెలంగాణ రాష్ట్రంలో కాలి బలపం తట్టుకొని ఊరూరతిరుగుతూ అభివృద్దిని పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. కాళేశ్వరం నిర్మాణం పెండింగ్ ప్రాజెక్టుల పూర్తితో దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. కేసీఆర్ ను ప్రతి రోజు తిడుతూ ఓటు వేయాలని అడుగుతున్న విపక్షాలు కేసీఆర్ కంటే ఎక్కువ ఏం చేస్తారో చెప్పడం లేదని వారు ఎద్దేవ చేశారు. మంచిని మంచిగ చెడును చెడుగ అంగీకరించే సమాజం తెలంగాణ సమాజమని, కరువుతో తండ్లాడిన తెలంగాణ లో నేడు నాట్లు వేయడానికి కూలీలు దొరకని పరిస్థితి వచ్చిందని, ఎట్టు చూసిన పాడిపంటలతో తెలంగాణ రాష్ట్రం పచ్చబడిందని వారు గుర్తు చేశారు. గత 8ఏళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్ష్యంగా చూస్తున్నారనిచ వారి ఆశీస్సులు బీఆర్ఎస్ పార్టీకే ఉన్నాయని, కేసీఆర్ సేవలు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. తెలంగాణ వ్యవసాయం దేశానికే తలమానీకం అని అన్నారు. దేశంలో 24గంటల ఉచిత కరెంటు వ్యవసాయనికి ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని వారు అన్నారు. యూపీ లో ఆయిల్ ఇంజన్ల మీద ఆదారపడి రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారని, 36లక్షల ఆయిల్ మోటర్లను అక్కడి రైతులు ఉపయోగిస్తున్నారని వారు గుర్తు చేస్తారు. తేశంలో తెలంగాణ అభివృద్ధికి ధీటుగా నిలిచే రాష్ట్రం మరేదిలేదని ప్రతి చేనుకు నీరు, ప్రతి చేతికి పని నినాదంతో రైతాంగానికి ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ వామన్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ సుకేశిని, ఎంపీపీ గుంత మౌనిక,మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, కౌన్సిలర్లు హోటల్ రాములుయాదవ్,రామ్మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నాయకులు సత్యం యాదవ్, ఉమా మహేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



చంటి పాపతో ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మహిళ



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## రాబోవు ఎన్నికలకు బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

-మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి



మాట్లాడుతున్న మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

**కల్వకుర్తి, మార్చి 26 ప్రభాతవార్త:** రాబోవు ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి మున్సిపల్ శాఖ బూత్ కమిటీలు శక్తి కేంద్రాల అధ్యక్షుల సమావేం పట్టణ అధ్యక్షులు బోడ నర్సింహ్మ అధ్యతన బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ అసమర్థత వైఫల్యంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారని, టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకుల వ్యహారంలో ప్రభుత్వానికి సంబంధించిన మంత్రుల హస్త ఉందని, కేవలం కొంత మందిని బలి చేసి చేతులు దులుపుకోవడం దుర్మార్గమన్నారు. రాబోవు ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి కల్వకుర్తి నియోజకవర్గంపై కమలం జెండా ఎగురవేయుటకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. అర్హులైన పేదవారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని, లేని యెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మొగిలి దుర్గ ప్రసాద్, నీరుకంటి రాఘవేందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, రవిగౌడ్, బాబీదేవ్, వివేకానంద, శ్రీధర్, శ్రీకాంత్, హరిశర్మ, సంపాతి శేఖర్‌రెడ్డి, రమేష్‌యాదవ్, శివాజీ, నాప శివ, లల్లుయాదవ్, మహేష్, సందీప్ తదితరులు ఉన్నారు.

## హామీలు ఎన్నికల స్టంట్‌గానే మిగిలాయి

◆అచ్చంపేట అభివృద్ధి శూన్యం: డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, మార్చి 26 ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామంటూ ప్రసంగాలు చేయడమే తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో ఈ ప్రాంత ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విమర్శించారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అచ్చంపేట పట్టణం మున్సిపాలిటిగా ఏర్పడిన తర్వాత ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుతారని ఆశించిన ప్రజలకుఎదురు చూపే మిగిలింది తప్ప అచ్చంపేట పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని ఆయన అన్నారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం, తాగునీటి పరిశుద్ధత, మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, సీసీ రోడ్ల నిర్మాణం, మిషన్ భగీరథ,తైబజార్ నిర్వహణ లాంటి ఎన్నో సమస్యలను పరిష్కరించి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేస్తామన్న మాటలు నీటి మూటలుగానే మిగిలాయని ఆయన అన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ అచ్చంపేటను మరో సిద్ధిపేటగా మారుస్తామని ప్రగల్భాలు పలికారే తప్ప ఇచ్చిన హామీలను నేరవేర్చలేదన్నారు. అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కౌన్సిలర్లపై వివక్ష చూపుతూ ప్రతినిత్యం ప్రాతినిథ్యం వహిస్తున్న వార్డుల్లో ఏ మాత్రం అభివృద్ధి చేపట్టకుండా అన్యాయం చేస్తున్నారని, పలుమార్లు కమిషనర్,చైర్మన్, అధికారులకు సమాచారమిచ్చిన ఫలితం లేకుండా పోయిందన్నారు. సోమవారం జరిగే మున్సిపల్ బడ్జెట్ సమావేశాల్లో 20 వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి సారించాలన్నారు. విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు గౌరిశంకర్, సునిత, చిట్టెమ్మ, మధు, సంధ్య, పట్టణ అధ్యక్షులు రఘురాం, శ్రీనివాసులు, రఘురాం తదితరులు ఉన్నారు.

## మన్యంకొండ వద్ద రోప్‌వే కోసం స్థల పరిశీలన



మన్యంకొండ వద్ద రోప్‌వే కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న టూరిజం యండీ

**దేవరకద్ర,మార్చి 26 ప్రభాతవార్త:** జిల్లాలో పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వం స్వామి దేవస్థానం వద్ద ఆదివారం పలు అభివృద్ధిపనుల ప్రారంభానికి టూరిజం యండీ మనోహర్ స్థలపరిశీలన జరిపారు. మన్యకొండ వద్ద నూతనంగా భక్తుల సౌకర్యార్థం రోప్‌వేతో పాటు పలు పనులను ప్రారంభిస్తున్నారు. దీంతో మంత్రి శ్రీనివాసగౌడ్ ఆదేశానుసారం ఆయన మన్యంకొండ వద్దకు వచ్చి ఈ స్థలపరిశీలన చేశారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానం వద్ద నూతనంగా ఏర్పాటు చేసే రోప్‌వే స్థలాన్ని ఆయన పరిశీలించారు. అలాగే నూతనంగా నిర్మించే కళ్యాణమండపం,లడ్డూ ప్రసాదం కౌంటర్‌ల స్థలాలను కూడ ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,ఈఓ శ్రీనివాసరాజు,పర్యవేక్షకుడు నిత్యానందచారి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరాలు

- దత్తత గ్రామాల్లో నిర్వహణకు చర్యలు
- ఎన్‌ఎస్‌ఎస్ పాలమూరు యూనివర్సిటీ కో ఆర్డినేటర్ డా.ప్రవీణ



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి26, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్,నారాయణపేట, జోగుళాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని సంబంధిత ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల దత్తత గ్రామాల్లో ఈ వారం నుంచి ఏప్రిల్ చివరి వారం వరకు 25-30శిబిరాలు ప్రారంబి ంచనున్నట్లు ఎన్‌ఎస్‌ఎస్ సెల్ పాలమూరు యూనివర్సిటీ కో ఆర్డినేటర్ డా.ప్రవీణ తెలి పారు. వేసవి 7రోజుల ప్రత్యేక శిబిరంలో కార్యకలాపాలతో పాటు 15-29 సంవత్సరాల మధ్య వయస్సున్న విద్య లేదా సాధారణ ఉపాధి లేని యువతకు సంబంధించిన సర్వే చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు పాలమూరు విశ్వవిద్యాలయంలో సర్వే శిక్షణకు సబంధించిన పోస్టర్‌ను మాస్టర్ ట్రైనర్ డాక్టర్ అర్జున్‌కుమార్ ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు, ప్రోగ్రామ్ యూనిట్ ఆఫీసర్లకు శిక్షణ ఇస్తారు. ఇంటర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ప్రోగ్రామ్ ఆఫీసర్లకు తమ పరీక్షలు ముగిసిన తర్వాత జూమ్ మీటింగ్ ద్వారా సర్వేపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ద్వారా ప్రోగ్రామ్ ఆఫీసర్లకు నిర్వహించచిన శిక్షణ కార్యక్రమాన్ని వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు ప్రశంసించారు.

మూడు రోజుల్లో మంత్రి సహకారంతో..

## పెద్దమందడి బ్రాంచ్ కెనాల్‌కు సాగునీరు

◆గుడిపల్లిగట్టు రిజర్వాయర్ నుండి మోటర్లు ప్రారంభం
◆పెద్దమందడి, ఖిల్లాఘణపురం మండలాల్లో 6వేల ఎకరాల వరి పంటలకు సాగునీరు అందే అవకాశం..
◆ఏర్పాట్లను పరిశీలించిన విట్టా శ్రీనివాస్‌రెడ్డి, రాజమహేందర్‌రెడ్డి



అల్లిపురం దగ్గర కెఎల్ఐ కాల్వ తూం దగ్గర మరమ్మత్తు చేస్తున్న పెద్దమందడి బీఆర్ఎస్ నాయకులు

**పెద్దమందడి,మార్చి26 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక కృషితో 3రోజుల్లో పెద్దమందడి బ్రాంచ్ కెనాల్‌కు సాగునీరు రానుంది. ఇరిగేషన్ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నీటి అంచనాలను అధికారులతో చర్చించారు. గుడిపల్లిగట్టు రిజర్వాయర్ కు అదనంగా 1టీఎంసీ నీరు రావాల్సి ఉండడంతో అధికారులతో మాట్లాడి ఆదివారం మోటర్లను ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో అధికారులు మోటర్లను ప్రారంభించడంతో కెఎల్ఐ కాల్వ ద్వారా నీటి వరద ప్రారంభమైంది. దీంతో బిజినపల్లి మండలం అల్లిపురం దగ్గర ఉన్న కెఎల్ఐ ప్రధాన కాల్వకు బుద్దారం చెరువు కు నీళ్లు వచ్చే తూం దగ్గర ఆదివారం సాయంత్రం పెద్దమందడి మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు అమ్మపల్లి విట్టా శ్రీనివాస్ రెడ్డి, అల్వాల మాజీ సర్పంచ్ రాజహేందర్ రెడ్డి హిటాచీ తో అల్లిపురం శివారులోని కెఎల్ఐకాల్వ దగ్గర మరమ్మత్తులు చేయడంతో బుద్దారం చెరువులోకి నీటి వరద ప్రారంభమైంది. రెండు లేదా మూడు రోజుల్లో బుద్దారం చెరువు పూర్తిగా నిండితే అక్కడి నుండి పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ కు సాగునీటి రాక మొదలవుతుంది. దీంతో కాల్వ వెంట ఉన్న బుద్దారం, అంకూరు, బలిజపల్లి, జంగమాయిపల్లి,వెంకటాపురం,పామిరెడ్డిపల్లి.వీరాయిపల్లి. చిన్నమందడి, సోళీపూర్, అల్వాల, మంగంపల్లి, అమ్మపల్లి, మోజర్ల, మద్దిగట్ట శివారులోని దాదాపు 6నుంచి 10వేల ఎకరాల వరి పైరుకు సాగునీరు అందనుంది. గత కొన్ని రోజుల నుండి సాగు నీరు లేక రైతులు పెద్దఎత్తున ఇబ్బందులకు గురికావడంతో వరి పంటలు ఎండు ముఖం పట్టాయి.రైతులు ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సాగునీటి శాఖఅధికారులతో మంత్రి మాట్లాడి సమస్య పరిష్కారానికి ప్రయత్నించినట్లు వారు పేర్కొన్నారు. ఈ నీటి రాకతో కాల్వలకు మోటర్లు వేసుకొని పంటలను సాగు చేసుకుంటున్న రైతులతో పాటు బోరు బావుల రీచార్జ్ కావడం మినిలిఫ్ట్‌లకు సాగునీరు అందనుంది. దాదాపు ఈ సాగునీరు వస్తే రెండుగ్రామాల్లో 15నుండి20వేల ఎకరాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఎండిపోయే ప్రమాదం నుండి బయటపడే అవకాశం ఉంది.



సాగునీటి ఏర్పాట్లను పరిశీలిస్తున్న విట్టా శ్రీనివాస్‌రెడ్డి, రాజమహేందర్‌రెడ్డి

## మానవత్వానికి మారుపేరు సీఐ సీతయ్య

●పేద మహిళకు ఇల్లు నిర్మించి ఎమ్మెల్యే చేత ప్రారంభించిన సిఐ

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 26 ప్రభాతవార్త:** మక్తల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సిఐ సీతయ్య మానవత్వానికి మారుపేరు అనడానికి ఎలాంటి ఢోకా లేదు. వివరాల్లోకి వెళితే గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో మక్తల్ సిఐగా సీతయ్య బాధ్యతలు చేయిస్తున్నారు. అయితే అప్పటి నుంచి కాకుండా గత నలుగురి సిఐలు మక్తల్ సర్కిల్‌లో పని చేసే వెళ్లిపోయారు. వారి దగ్గర వంట మనిషిగా రేష్మఅనే ఒక మైనార్టీ మహిళ పనిచేస్తుంది. అయితే సీఐ సీతయ్య రావడంతో ఆయన దగ్గరకూడా యధావిధిగా ఒంటరిగా ఆమహిళ వచ్చి వంట చేసి వెళ్లేది. దీనిద్వారానే కుటుంబాన్ని పోషిస్తూ జీవనం కొనసాగిస్తుంది. అయితే గత సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడడంతో తమకున్న పూర్తిగా కూలిపోయిందని దాంట్లోనే కొద్దో గొప్పో కవర్లు కప్పుకుని జీవనం సాగించేది. సీఐ సీతయ్యకు తన బాధను తెలపగా వెంటనే సీఐ సీతయ్య తాను తన సిబ్బందితో కలిసి వెళ్లి ఆమె కుటుంబ నేపథ్యం ఉంటున్న నివాసాన్ని పరిశీలించి ఆమెకు ఉన్న స్థలంలోని మట్టిమిద్దె తీసివేసి ఒక ఇంటిని నిర్మించి ఇవ్వాలని అనుకున్నారు.అనంతరం అదేవిధంగా కొత్త ఇంటిని నిర్మించి ఆ మహిళకు ఆదివారం కొత్త ఇంటిని నిర్మించి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఇంటిని ప్రారంభించి తాళాలు అందించారు. ఇంటి ప్రారంభానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆ కుటుంబ నేపథ్యాన్ని ఆరా తీశారు. పోలీస్ వృత్తిలోఉండి అనేక సేవా కార్యక్రమాలు చేసిన ఎమ్మెల్యే అభినందించి శభాష్ అన్నారు.అనంతరం ఎమ్మెల్యేను సీఐ సీతయ్య దంపతులు శాలువాతో సన్మానించారు. అనంతరం ఇంటి తాళాలు అందుకునే సమయంలో కుటుంబ సభ్యులు సిఐ సీతయ్యతో ఎంతో ఆనంద భాష్పాలతోసంతోషంవ్యక్తంచేశారు.ఇలాంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఐసీతయ్యను నియోజకవర్గ ప్రజలే మరొక్కసారిశభాష్ సిఐ సీతయ్య అంటూ సెల్యూట్‌చేసి అభినందించారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సిఐ సీతయ్య



ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## కార్పొరేట్‌కు కొమ్ముకాస్తున్న బీజేపీ

- సీపీఎం జనచైతన్య యాత్ర సభలో నేతలు



ప్రజలకు అభివాదం చేస్తున్న సీపీఎం నేతలు, మున్సిపల్, ముడా చైర్మన్లు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 26, ప్రభాతవార్త:** బీజేపీ మతోన్మాద శక్తులకు ప్రోత్సహిస్తూ, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని పలువురు నేతలు ఆరోపించారు. ఈమేరకు సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర బస్సు జాత సాయంత్రం మహబూబ్ నగర్‌కు చేరుకున్న సందర్భంగా మున్సిపల్ టౌన్ హాల్ ముందు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, చుక్క రాములు,రమా, వెంకట్‌రాములు, రమణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న మాట్లాడారు. బీజేపీ అంబానీ, అదానీలకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతున్నాడని ఆరోపించారు. ఎల్ఐసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేసే కుట్ర జరుగుతున్నదన్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. మత విద్వేషాలను రెచ్చగొడుతూ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని స్వాగతిద్దామని, మతసామరస్యం, సామాజిక న్యాయం అందే వరకు పోరాడాలని కోరారు.

## సృష్టికి మూలం అమ్మ

-జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అమ్మపాద, ఆశీర్వచన కార్యక్రమం



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపడుతున్న దృశ్యం

**వెల్దండ, మార్చి 26 ప్రభాతవార్త:** అమ్మ అనే పదంలోనే గొప్పతనం, కమ్మదనం ఉందని, అమ్మ ఒడిలోనే ఉంది పవిత్రత, ఆత్మీయత, అనురాగం. అలానా, అప్యాయాత, లాలన, ఆలన,పాలన వెలకట్టలేనివి. భూమికి మీదికి ఎలా వచ్చామో తెలిపేదే అమ్మ. విశ్వంలో కొలించేందుకు ఏదైతే వీలు కాదో అదే తల్లి ప్రేమఅని, తల్లి ఒక బిడ్డకు జన్మనివ్వడానికి తన జన్మను, జీవితాన్ని ప్రాణాన్ని పణంగా పెడుతుందన్నారు. తన గర్భంలో రక్తపు ముద్దగా ప్రాణం పోసుకుంటున్న శిశువును 9 నెలల పాటు ప్రతి క్షణం ఒక యుగంలా గడుపుతుందన్నారు. 9 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తన ప్రతిరూపం, కలలదీపం ప్రపంచానికి చూపించేందుకు తహతహలాడుతోంది. బిడ్డకు జన్మనిచ్చే సమయంలో ప్రసవ వేదనలో, పురిటి నొప్పిలతో చావు వరకు వెళ్లి పునర్జన్మ పొంది బిడ్డకు జన్మనిస్తోంది. మాతృమూర్తి తన బిడ్డను కళ్ల ముందు కనిపించకగానే పుట్టేడు నొప్పులు, బాధలు మరిచి ప్రపంచాన్ని జయించినంత ఆనందంగా ఉంటుంది.సృష్టికి మూలం అమ్మ... కనిపించే దైవం అమ్మ అని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ ఢిల్లీ అధికార ప్రతినిధి మందా జగన్నాథ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో అమ్మపాద పూజ,ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కేంద్రంతో పాటు పలు మండలాల్లోని విద్యార్థులు తమ తల్లిదండ్రులు, పెద్దలు వారి తలిదండ్రులను తీసుకొచ్చి అమ్మ పాద పూజా కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణలు, ఆశీర్వచనల మధ్య ఘనంగా నిర్వహించారు. అమ్మలకు కానుకగా పూజా సామాగ్రి, పూల దండ, చీరను ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ ఢిల్లీ అధికార ప్రతినిధి మందా జగన్నాథ్, బీఆర్ఎస్ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, యోగా గురువు రమేష్‌గురూజీ, ఎంపీపీ తిర్మణి నిర్మల శ్రీశైలంగౌడ్, వెల్దండ జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రోజు రోజుకు సమాజంలో దిగజారుతున్న తల్లిదండ్రులపై ప్రేమాభిమానాలు పెంచడం కొరకు జన్మనిచ్చిన తల్లికి కృతజ్ఞతలు తెలియజేయడం పాదపూజతోఒక అవకాశంకల్పించడం మంచి శుభపరిణామమన్నారు. వేద పండితుల ద్వారా అమ్మ పాద పూజ, అమ్మ పిల్లలకు ఆశీర్వచనం చేయించడం దైవకార్యమన్నారు. ఉప్పల వెంకటేష్ సారథ్యంలో గత 15 సంవత్సరాల నుంచి అమ్మ పాదపూజోత్సవాన్ని నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు. తల్లిదండ్రుల మనస్సును నొప్పించకుండా వారిని మంచిగా చూసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ద్వారానే మనం ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామనే విషయాన్ని మరువద్దన్నారు.శృతిలయ కల్చరర్ఆధ్వర్యంలో నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్య క్రమంలో నాయకులు ఉప్పుఆంజనేయులు,ఉప్పల అచల్,బుచ్చిబాబు, సురేందర్‌రెడ్డి,చిత్తరంజన్ దాసు,విజేష్, పూరిరమేష్, రాఘవేందర్, హరికిషన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.



అమ్మపాదపూజ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఢిల్లీ అధికార ప్రతినిధి మందా జగన్నాథ్



అమ్మ ఆశీర్వదం తీసుకుంటున్న ఉప్పల వెంకటేష్

# అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- ఎరుకల కులస్తులకు కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం 8గుంటల స్థలం కేటాయింపు..
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ఎరుకల కులస్థులకు స్థలం కేటాయింపు ప్రొసిడింగ్ అందిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మార్చి 26 ప్రభాతవార్త:** అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మంత్రి కార్యాలయంలో ఆదివారం మంత్రి నిరంజన్ రెడ్డి చేతులమీదుగా ఎరుకల కులస్థుల భవన నిర్మాణం కోరకు సర్వే నెంబర్ 411లో సుమారు 8గుంటల స్థలానికి పంబంధించిన ప్రొసిడింగ్ ను వనపర్తి జిల్లా ఎరుకల కుల సంఘం నాయకులకు ప్రొసిడింగ్ కాపీని బవంకతి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కొందరు రాజకీయ లబ్ది కోసం కులమతాల మధ్య చిచ్చు పెడుతున్నారని, ఆ పార్టీలకు దూరంగా ఉండాలని సూచించారు. తెలంగాణ వచ్చాక ఎస్టీ ఎరుకల కులస్థులకు ప్రభుత్వం 10% రిజర్వేషన్ కల్పించిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎరుకల కులస్థులు అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రిజర్వేషన్‌ల పెంపుతో ఆదివాసీలు,గిరిజన, కోయ, గోండ్రు, లంబాడీ కులాలకు ఎంతో లబ్దిచేకూరిందని అన్నారు. ఎరుకల సంఘం భవనం, ఎరుకల కమ్యూనిటీ భవన నిర్మాణానికి 8గుంటల భూమి కేటాయించినట్లు రూ.10లక్షలు నిర్మాణానికి ఇస్తున్నట్లు వారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మనపాడు పెద్దఎల్లయ్య, సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సిల్మర్తి బాలస్వామి, మానపాడు వెంకటయ్య, సిల్‌మూర్తి ఆంజనేయులు,బాలస్వామి,కురుమయ్య, ఉబ్బసారం వెంకటేష్, ఉల్లంగొండ తిరుపతయ్య,వెన్నచర్ల బాలస్వామి, రాములు,చిన్నయ్య, గంగన్న, వెంకటయ్య, రాములు, డబ్బా రాములు,బాలయ్య, కేతెపల్లి వెంకటయ్య, నరసింహ, దొమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే ఆల



**దేవరకద్ర,మార్చి 26 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బల్సుపల్లికి చెందిన ఓ భాదితుడికి ఆదివారం ఎమ్మెల్యే ఆల ఆలవెంకటేశ్వర్‌రెడ్డి ఎల్‌ఓసిని అందజేశారు. బల్సుపల్లికి చెందిన రాజుకు హైద్రాబాద్‌లోని పంజగుట్టలో నున్న నిజాం ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రిలో చికిత్స చేసుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన లక్ష రూపాయల ఎల్‌ఓసిని భాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకుడు కొండ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులు దక్కించుకొన్న మూడు పంచాయతీలు

-మంత్రి,ఎమ్మెల్యే,కలెక్టర్ల చేతుల మీదుగా ఆవార్డులు అందుకొన్న సర్పంచులు



**దేవరకద్ర,మార్చి 26 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలోని 3 పంచాయతీలు 2023 జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులు దక్కించుకొన్నాయి. దేవరకద్ర మండలంలోని కౌకుంట్ల, గుడిబండ, గోపన్‌పల్లి గ్రామ పంచాయతీలు ఈ ఆవార్డులను సోంతం చేసుకొన్నాయి. దీంతో మహబూబ్ నగర్‌లో శనివారం జరిగిన ఉత్తమ పంచాయతీల అవార్డుల ప్రాధానోత్సవ కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచులు స్వప్నకిషన్‌రావు.ఎద్దుల జ్యోతి,కోట్ల రజితరెడ్డిలకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,కలెక్టర్ రవినాయక్‌ల చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకొన్నారు.ఈ సందర్బంగా ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్‌లను కూడ వారు అందుకొన్నారు. జాతీయ ఉత్తమ పంచాయతీఆవార్డులు అందుకొన్నసర్పంచులను యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్, బీఆర్ఎస్ మండలం మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్‌లు అభినందించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ సమిష్టి కృషితో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణలోని గ్రామాల పరిస్తితి బాగా మారిపోయిందన్నారు.దీనంతటికి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో గ్రామాభివృద్ధికి కృషిచేయడమే ప్రధానకారణమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలం మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,యంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షలో జీఎంఆర్




**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 26, ప్రభాతవార్త:** గాంధీభవన్‌లో ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు యువనేత, రాహుల్ గాంధీపై బీజేపీ కక్ష సాధింపు, అనర్హత వేటుకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తలపెట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షకు పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా, వివిధ మండలాల ముఖ్య నేతలు, పార్టీ అధ్యక్షులతో భారీ సంఖ్యలో తరలి వచ్చి దీక్షకు సంఘీభావం తెలిపారు.

## స్నేహితురాలికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

**దేవరకద్ర,మార్చి 26 ప్రభాతవార్త:** సాటి స్నేహితురాలికి పూర్వ విద్యార్థుల ఆదివారం ఆర్థికసహాయాన్ని అందజేసి తమ పెద్ద మనసును చాటుకొన్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.దేవరకద్ర మండలం కౌకుంట్ల గ్రామానికి చెందిన బాలమణి ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతుంది. దీంతో ఈ విషయం తెలుసుకొన్న ఆమె స్నేహితులైన 1991-92 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆమె ఇంటికి వెళ్ళి పరామర్శించారు. అలాగే తన స్నేహితురాలు బాలమణికి చికిత్సనిమిత్త రూ.30 వేల ఆర్థికసహాయాన్ని అందజేశారు.ఈ విధంగా తనకు ఆర్థికసహాయాన్ని అందజేసిన సాటి స్నేహితులకు బాలమణి కృతజ్ఞతలు తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి పూర్వవిద్యార్థుల అపన్నహస్తం

**దేవరకద్ర,మార్చి 26 ప్రభాతవార్త:** మృతిచెందిన స్నేహితుడి కుటుంబానికి సాటి స్నేహితులైన పూర్వవిద్యార్థుల ఆదివారం అపన్నహస్తాన్ని అందజేశారు.ఆర్థికసహాయాన్ని అందజేసి తాము అండగా ఉన్నామన్న భరోస ఇచ్చారు. దేవరకద్ర మండలం మీన్గవానిపల్లి గ్రామానికి చెందిన ప్రదీప్‌రెడ్డి(34) ఇటీవల ఆరోగ్యం క్షిణించి మృతి చెందారు. మృతుడికి భార్య,2 ఏళ్ళ బాబు ఉన్నాడు.దీంతో ప్రదీప్‌రెడ్డి దశదినకర్మ రోజు మృతుడి స్నేహితులైన దేవరకద్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-04పదవ తరగతి చెందిన పూర్వ విద్యార్థులు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే ఆ కుటుంబానికి రూ.65 వేల ఆర్థికసహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. సాటి స్నేహితుడి పట్ల సాటి స్నేహితులు చూపిన చొరవను అందరు కొనియాడుతున్నారు. వారు చేసిన పనికి అందరూ అభినందిస్తున్నారు.అందరూ స్నేహితులా వందనం అని అంటున్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉండే పార్టీ బిఆర్ఎస్ పార్టీ

- కార్యకర్తలే పార్టీకి బలం బలగం
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు చేసింది ఏమి లేదు
- పేదలకు సాయం చేయాలన్నదే సీఎం కెసిఆర్ లక్ష్యం
- సీఎం కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, హాజరైన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

***మల్దకల్, మార్చి 26 ప్రభాతవార్త :*** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా కెసిఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పార్టీలకతీతంగా ప్రతి గడప గడపకు అందించిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్న దేశంలో ఏకైక పార్టీ బిఆర్ఎస్‌పార్టీ అన్నారు. నేడు మల్దకల్ మండలం అన్ని గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం జరుగుతుందని వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు, రైతులకు రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కెసిఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు వంటి నగదు బదిలీ పథకాలతో పాటు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, స్మశాన వాటికలు వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మన ఊరు మనబడి మండలంలో పాఠశాలలను మౌలిక వసతులు కల్పిస్తూ ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. వివిధ అభివృద్ధి పనుల ద్వారా మల్దకల్ మండలంలో సుమారు 363 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేశామని వివరించారు. బిజెపి పార్టీ పక్కనే ఉన్న కర్ణాటక ప్రాంతంలో అధికారంలో ఉంది కానీ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు కర్ణాటక ప్రాంతంలో అమలు కావడం లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కెసిఆర్ పుట్టిన బిడ్డనుండి చావుకు కాలు చాపే వృద్ధులవరకు అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, దళారి వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా దళితుల కోసం సీఎం కెసిఆర్ దళితబంధు పథకం ప్రవేశపెట్టి దళితులు ఆర్థిక అభివృద్ధి సాధిస్తూ ఆత్మ గౌరవంగా జీవించాలని దళిత బంధు ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడు కెసిఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర ప్రాంతాల ప్రభుత్వాలు వారి రాష్ట్రంలో కూడా ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు కావాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై సవతి ప్రేమ చూపించడం జరుగుతుంది. ప్రజలందరు ఈ విషయాలను గ్రహించాలని హెచ్చరించారు.ఈ మధ్య కాలంలో వివిధ రకాల వేషాలతో గ్రామాలలో వచ్చి కులాల,మధ్య మతాల మధ్య చిచ్చులు పెడుతున్నారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని,ఒక్కసారి ఆలోచించండని వారు చెప్పిన మాటలు వింటే అభివృద్ధిలో మన గ్రామాలు మరో 20 సంవత్సరాలు వెనక్కి పోతుందని, కాబట్టి తప్పుడు మాటలు వినకుండా వారి ప్రలోభాలకు లొంగకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, ఆలయ కమిటి ఛైర్మన్ ప్రహ్లాదరావు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న,సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ విష్ణు, మండలం సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ యాకోబు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, కో ఆప్షన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యరెడ్డి, సీతారాంరెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, శేషంపల్లి నరసింహులు, తూంకృష్ణారెడ్డి, అజయ్, రమేష్‌రెడ్డి, నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్‌రెడ్డి,రామచంద్రారెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, నరెందర్, మధునాయకి, జనార్ధన్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, మహబూబ్ అలీ, చక్రధర్‌రెడ్డి, కురుమన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహులు, పరశురాముడు, బద్రి మండల యూత్ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు శ్రీరామరక్ష

## పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకెళ్లాలి: ఎమ్మెల్యే అబ్రహాం

**అయిజ, మార్చి 26 ప్రభాతవార్త :** దేశంలో, రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్షగా నిలుస్తాయని ఎమ్మెల్యే అబ్రహాం, కన్స్యూమర్ ఛైర్మన్ గట్టు తిమ్మప్పలు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని సంకాపురం గ్రామంలో సర్పంచ్ సుజాత మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రాముడు ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ఆధ్వర్యంలో ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని అలాగే దేశం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ సాధ్యమని ఎందుకు ప్రతిఒక్క బిఆర్ఎస్ కార్యకర్త సమన్వయంతో కష్టపడి వర్గాల విభేదంగా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేసేందుకు తోడ్పడుతుందని వారు అన్నారు. తెలంగా రాష్ట్రం ఆవిర్భావించక ముందు ఉన్న పరిస్థితులు ఆనాడు వలసలు వెళ్లే మనం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత నేడు మన రాష్ట్రానికే పక్కన ఉన్న రాష్ట్రాల ప్రజలు వలసలు వస్తున్నారని ఇందుకు నిదర్శనం సంక్షేమ పథకాలేనని వివరించారు. ఎన్నికల సమీకరిస్తున్న తరుణంలో కులాలు,మతాల మధ్య చిచ్చు రగిలించేందుకు ప్రయత్నాలు చేసే బిజెపి, ఇతర పార్టీ నాయకులను తరిమికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడమే కాకుండా సిబిఐ ఈడి ఐటి దాడులంటూ రాజకీయాలకు ఏ విధంగా వినియోగించుకుంటుందో ప్రజలు చూస్తున్నారని త్వరలోనే జరగబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పే విధంగా ప్రతి కార్యకర్త పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విఎం అజయ్, ఆర్డీఎస్ మాజీ ఛైర్మన్ సీతారాంరెడ్డి,కురువపల్లయ్య, ఉత్తనూర్ రామచంద్రారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహాం, కన్స్యూమర్ ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, హాజరైన నాయకులు, కార్యకర్తలు

## తిరుచ్చిసేవపై ఊరేగిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామివారు

**దేవరకద్ర,మార్చి 26 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడినుండి దేవస్థానం ముందున్నరథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేద మంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది.ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు.స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**-అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్బంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్బంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**మల్దకల్, మార్చి 26 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రంలోని రూ 8 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా మల్దకల్ మండల పరిధిలోని ఎద్దులగూడెం గ్రామంలో కమ్యూనిటీ హాల్ (ఫంక్షన్ హాల్) ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యేకు గ్రామసర్పంచ్ శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే సీఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో న్ని గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, గ్రామాలపై సీఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్యాంకర్, ఒక ట్రాక్టర్, అదేవిధంగా గ్రమ ప్రజలందరు ఆదర్శంగా ఉండాలని ఎప్పుడు పరిశుభ్రంగా గ్రామాల నుంచి పోవడానికి మల్టీపర్పస్, డంపింగ్ యార్డులో, గ్రామంలో ప్రజలు కాసేపు సాయంకాలం సమయంలో ఆహ్లాదకరమైన వాతవరణంలో గడపడానికి పల్లెప్రకృతి వనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైకుంఠధామాలు అదేవిధంగా గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు గ్రామపంచాయతీ భవనాలు ఏర్పాటు చేయడం గ్రామాలలో పట్టణాలను తీర్చిదిద్దడం జరుగుతుందని కెసిఆర్ నాయకత్వంలో సాధ్యమవుతుందని తెలిపారు.రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా గద్వాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోపేద ప్రజలు వివాహ శుభకార్యాలు జరుపుకోవాలని మల్టీ పర్పస్ కమిటిహాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఫంక్షన్ హాల్‌లో త్వరలో అన్ని గ్రామాలలో అన్ని సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి రావడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి రాజారెడ్డి జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపివీరన్న,సర్పంచ్ యాకోబు, ఎంపిటిసి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్, నరెందర్,మధునాయకి, నర్సింహులు, పరశురాముడు కో ఆప్షన్ మెంబర్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## వైద్యులు దైవంలో సమానం

### పేట వైద్యులు ప్రసాద్‌శెట్టి దంపతులకు ఉగాది నంది పురస్కారం



**నారాయణపేట ప్రతినిధి, మార్చి 26 ప్రభాతవార్త:** దీపికా ప్రసాదశెట్టి దంపతులకు ఉగాది నంది పురస్కార అవార్డు వరించింది.కళానిలయం సాంస్కృతిక సంఘసేవా సంస్థ వారు జి. పద్మశ్రీ డా. నటరాజ రామకృష్ణ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంతో మంది పేద ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను నారాయణపేటకు చెందిన సునంద ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు దీపికా ప్రసాద్‌శెట్టి దంపతులను దైవాజ్ఞశర్మ, సముద్రాల వేణుగోపాలచారి ఉగాది నంది పురస్కారం అవార్డును అందించి పూలమాల శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్యులు మరో భగవంతులని డాక్టర్ దీపికా ప్రసాద్‌శెట్టి దంపతులు సమాజంలో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడం పేట జిల్లాకే గర్వకారణం అన్నారు. వెనుకబడిన జిల్లాలో ఒక గొప్ప వైద్య వృత్తి డా. అలాంటి దాంట్లో ఈ జిల్లాలో రాణించడం ఎంతో అభినందనీయమని అలాంటి వారికి ఈ పురస్కారాలు అందించడం చాలా సంతోషకరమని నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన డా. ప్రసాద్‌కు ఇలాంటి అవార్డు రావడంతో జిల్లా వైద్యులతో పాటు ప్రముఖులు, ప్రజలు తోటి వైద్యులు అభినందించారు.

## శ్రీరామ నవమి ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే



శ్రీరామ నవమి ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**మక్తల్, మార్చి 26 ప్రభాతవార్త:** వివిధ గ్రామాలలో పెద్ద ఎత్తున సిసి రోడ్లు, డ్రైనేజీల పనులను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మక్తల్ శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీరామ నవమి సందర్భంగా ఏర్పాట్లను ఆలయ అధికారులతో కలిసి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆవరణలో శ్రీరామ నవమి కళ్యాణ మండపం ఎలా ఏర్పాటు చేయాలి వచ్చే వారికి వసతులు ఎలా కల్పించాలి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలని ఆలయ అధికారులకు మున్సిపల్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ నాగశివ, సిఐ సీతయ్య, వార్డు కౌన్సిలర్ స్థానిక నాయకులు ఉన్నారు.

## నేటినుంచి కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

**ఇటిక్యాల, మార్చి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యాక్షేత్రంలో గల కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను ఈనెల 27న సోమవారం నుండి వచ్చేనెల 1వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ సురేంద్రరాజు తెలిపారు. శ్రీరామ నవమి పండగను పురస్కరించుకుని ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు 27న ఉదయం కోయిల్ అల్వార్ తిరుమంజసం, సాయంత్రం అంకురార్పణ, 28న ఉదయం ధ్వజారోహణం, సాయంత్రం శ్రీలక్ష్మి హయగ్రీవ హోమం, 29న ఉదయం దన్వంతరి హోమం, సాయంత్రం సుదర్శన హోమం, 30న ఉదయం 10 గం.లకు సీతారామ కళ్యాణోత్సవం, సాయంత్రం రథోత్సవము, 31న ఉదయ చక్రస్నానం, మహాపూర్ణాహుతి, సాయంత్రం ఐశ్వర్య ప్రాప్తి, మహాలక్ష్మి హోమం, ఏప్రిల్ 1వతదీన ఉదయం రామచంద్రుల సామ్రాజ్య పట్టాబిషేకం, సాయంత్రం ద్వాదశారాధన, పుష్పయోగం, ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని మేనేజ్ సురేంద్రరాజు తెలిపారు. కావున 30న జరిగే స్వామివారి కళ్యాణోత్సవానికి జోగులాంబ జిల్లాలోని ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గాంధీభవన్ దీక్షలో కాటం ప్రదీప్‌గౌడ్

**దేవరకద్ర,మార్చి 26 ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీకి మద్దతుగా హైద్రాబాద్‌లోని గాంధీభవన్ వద్ద ఆదివారం జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షలో దేవరకద్రకు చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భగంఆ అక్కడ టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు ప్రదీప్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.ఈ దీక్షలో దేవరకద్రకు చెందిన కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్వ రాందాసు, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్, ఓబిసి నాయకుడు రాజమూరి శ్రీనివాసులు కూడ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అదృష్టవంతులు

● ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**ఊట్కూర్, మార్చి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామ ప్రాథ మిక ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం నిర్వహించిన వార్షి కోత్స వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అధ్యక్షతన రామ్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆట, పాటలు, శారీరక ప్రదర్శనలు, యోగాసనాలు, డంబు ల్స్, పిరమిడ్స్, దేశభక్తి, దైవభక్తి పాట నృత్యాలతో ఆద్యంతం హుషారుగా, ఉల్లాసంగా కొనసాగడం జరిగింది. ముఖ్య అతిథి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలను చూస్తే చాలా సంతోషంగా ఉందని అంకితభావం గల ఉపాధ్యాయులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా మన పాఠశాలలు నేడు కార్పోరేట్ స్థాయికి పోటీగా ఆకర్షణగా కొత్తగా రూపుదిద్దుకున్నాయన్నా రు. మన విద్యార్థులు ప్రతి సంవత్సరం ఎన్ఎంఎంఎస్ వంటి పోటీ పరీక్షల్లో కూడా విజేతలుగా నిలవడం అసాధారణ విషయం అని ఉపాధ్యాయుల కృషికి, తల్లిదండ్రుల తోడ్పాటు కూడా తోడైతే వారే అద్భుతాలు సృష్టిస్తారని దానికి ఈ వేదికపై ఉన్న ప్రతిఒక్కరం ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారిమి ఇదే నిదర్శనం అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రతిరోజు కనీసం ఒక గంట సమయం కేటాయించి వారితో విద్యాపరమైన విషయాలు కానీ ఇతర విషయాలు కానీ విపులంగా చర్చించాలని అప్పుడే విద్యార్థుల్లో భయం, ఆత్మన్యూనతా దూరం అయ్యి వారిలో కొత్త ఆలో



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

చనలు రెక్కలు తొడుగుతాయని అన్నారు. నేడు ఈ పాఠశాలల్లో ఒకటవ తరగతి విద్యార్థి ఆంగ్ల భాషలో మాట్లాడడం చూస్తుంటే నేను కూడా విద్యార్థి దశలో ఉంటే ఇటువంటి పాఠశాలలోనే చదువుకునే అవకాశం నాకు దక్కేది కదా అన్నారు. జడ్పీటిసి అశోక్‌గౌడ్ మాట్లాడుతూ విద్యా అంటే కేవలం చదు వుకు మాత్రమే కాకుండా వారిలో కొత్త ఆలోచనలు పెంచేలా ఆడుతూ, పాడుతూ అన్ని రకాల అభివృద్ధి కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగు తుందని ఇక్కడి పాఠశాల వాతావరణం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంద ని అన్నారు. పిఆర్‌టియు జిల్లా కార్యదర్శి వై.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ



విద్యార్థినిలతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టి పాఠశాల ఆధునీకరణకు నడుం బిగించడం సంతోషదాయకమైన విషయం.ఇది ప్రభుత్వ పాఠశాలలకు మరోవిప్లవ దశవంటిది అన్నారు. కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ యశోదమ్మ, ఎంపిటిసి వీర రాఘవరెడ్డి, పిఎసి ఎస్ ఛైర్మన్ ఎం.బాల్‌రెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్లు కోట్ల నర్సింహులు, మక్బుల్ ఖాన్, పిఆర్‌టియు ఊట్కూర్, నారాయణపేట అధ్యక్షులు శ్రీనివాసులు, రఘువీర్, భాస్కర్, మాజీజడ్పీటిసి అరవింద్‌కుమార్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..

● 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



వెల్టూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న పూర్వ విద్యార్థులు

**పెద్దమందడి, మార్చి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 1998-99 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం వెల్టూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉపాధి రీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఒక వేదికపై కలుసుకోవడంతో ఆత్మీయ పలక రింపులతో సందడి వాతావరణం నెలకొంది. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను సన్మానించి వారితో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకు న్నారు. ఏప్రిల్ 03నుండి 10వతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పూర్వ విద్యార్థులు పరీక్షసామాగ్రిని వితరణగా ఇచ్చారు. గ్రామ సర్పంచ్ ఆర్.శ్రీని వాస్‌రెడ్డి, మాజీ వైస్ఎంపీపీ సాక వెంకటయ్య హాజరై పూర్వవిద్యార్థులతో మాట్లాడి వారిని అభినందించారు. కార్యక్రమంలో రవీందర్, భాస్కర్, శేఖర్, శ్రీను, కరేందర్, రాజేష్, బాలరాజు, నరేందర్, బండిరాజు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ



**శ్రీరంగాపురం, మార్చి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కో కన్వీనర్ గుడిసె ధర్మ ఆధ్వర్యంలో ఆదివారం బీఎస్పీ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వనపర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీరంగాపురం ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి, పెబ్బేరు మండల కన్వీనర్ రాంబాబు మాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ కార్యకర్తలు రంజిత్, శంకర్, ఈశ్వర్, విష్ణు, పవన్, రాజా, వినయ్, మహేష్, నిరంజన్, కేశవులు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమరచింతకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి రాక

**అమరచింత, మార్చి 26 ప్రభాతవార్త:** మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సోమవారం అమరచింత లో పర్యటిస్తారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కల నర్సింహులు గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్ తెలిపారు. ఉదయం 10గంటలకు తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ, అలాగు అమరచింత మండల బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారని, అనంతరం మున్సి పల్ కార్యాలయంలో నిర్వహించే మున్సిపల్ బడ్జెట్ సమీక్ష సమావేశంలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు బారీగా పాల్గొనాలని వారు కోరారు.

## సీసీ రోడ్డు పనుల పరిశీలన



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**అడ్డాకుల, మార్చి 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కాలేజీ పక్కన ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మంజూరైన రూ.4 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు మండల బీఆర్ఎస్ నాయకులు ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, రైతు బంధు సమితి గ్రామఅధ్యక్షుడు బొడ్డు రమేష్, బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు డి,శ్రీనివాస్ యాదవ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జహంగీర్ గోరి, నాయకులు మేస్త్రీ దానియేలు, కిన్నెర దానేలు, మనోహర్, శౌకత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి

**వెల్దండ, మార్చి26 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని గానుగట్టు తాండ గ్రామ పంచాయతీ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని కోరుతూ సర్పంచ్ పత్యానాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. గానుగట్టుతాండకు వచ్చే బీటీ రోడ్డు ఫారెస్ట్ అటవీశాఖ ఆధీనంలో ఉండటంతో బీటీ రోడ్డు కొంత మేర ఆగిపోయిందని, బీటీ రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలి పారు. కార్యక్రమంలో సర్పంచ్ భీరయ్య, నాయకులు గోపాల్‌నాయక్, కరు ణాకర్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత అవార్డు మరింత బాధ్యతను పెంచింది

● ముందరి తండా సర్పంచ్ జయంతి శంకర్ నాయక్

**పెద్దమందడి, మార్చి26 ప్రభాతవార్త:** దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచా యితీ సతత్ వికాస్ పురస్కార్ అవార్డులో బాగంగా పెద్దమందడి మండ లం ముందరితాండ గ్రామ పంచాయితీ పచ్చదనం పరిశుభ్రత లో జిల్లా స్థాయిలో 3వ స్థానం కైవసం చేసుకుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యా లయంలో శనివారం నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ జయంతి శంకర్ నాయక్, పంచాయితీ కార్య దర్శులకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాల్లో సమిష్టి కృషితో అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ జయంతి శంకర్ నాయక్ మాట్లాడుతూ తమ గ్రామ పంచాయితీపి వరించిన ఈ అవార్డు తమ బాధ్యత మరింతగా పెంచిందని ఇంజనీరింగ్ వరకు చదివినప్పటికీ కేవలం ప్రజా సేవ చేసేం



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సర్పంచ్ జయంతి శంకర్ నాయక్

దుకే రాజకీయాల్లోకి రావడంజరిగిందని గ్రామప్రజలు అధికారుల సహా యంతోముందరితాండాను మరింత అభివృద్ధి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## సన్మానాలు కాదు.. పంచాయతీ సిబ్బందిని ఆదుకోండి!

-బుజ్జగింపుల కోసమే సన్మానాలా..!

-కోనాపూర్ గ్రామ సర్పంచ్ క్యామ పరుశరాం

**వంగూరు, మార్చి 26 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం 14,15 ఫైనాన్స్ ద్వారా అందించే నిధులను పక్కదారి పట్టించి కనీసం గ్రామ పంచాయతీల్లో పనిచేసే సిబ్బందికి ప్రతి నెల వేతనాలు చెల్లించ కపోవడంతో వారి కుటుంబం రోడ్డున పడుతుంటే నేషనల్ పంచాయతీ అవార్డులను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు సూచించి సర్పంచ్‌లకు సన్మా నం చేయడమేమిటని ప్రశ్నించారు. మండలంలో 27 గ్రామ పంచా యతీలు ఉంటే 27 గ్రామ పంచాయతీలు నేషనల్ అవార్డుకు ఎంపికయ్యా యా అని అధికారులను అడుగడంతో సమాధానం కూడా చెప్పకుండా కేవలం సర్పంచ్‌లను బుజ్జగించడం, నాయకుల వద్దకు రప్పించుకోవడం కోసమే అన్ని గ్రామాల సర్పంచ్‌లను పిలిపించి సన్మానాలు నిర్వహించారని



ఆయన ఎద్దేవా చేశారు. సన్మానాలపై ఉన్న శ్రద్ధ గ్రామ పంచాయతీల్లో పనిచే స్తున్న వర్కర్లకు వేతనాలు అందించి వారిని ఆదుకోవాలని, వారిపై ఎందుకు శ్రద్ధ వహించడం లేదన్నారు. గ్రామ పంచాయతీల్లో మురుగు కాల్వలు, చెత్త చెదారాన్ని ఏరి వేస్తేనే సర్పంచ్‌కు, గ్రామానికి ఇలాంటి అవార్డులు వస్తా యని, సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించకపోవడం విడ్డురమని ఆయన పేర్కొన్నారు. గ్రామాలాభివృద్ధి కోసం 14,15 ఫైనాన్స్‌వచ్చే నిధులనుపక్కదారి మళ్లీంచకుండా గ్రామాభి వృద్ధికి కేటాయిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు అవకా శం ఉంటుందన్నారు.

## రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణకు భయపడే బీజేపీ అనర్హతవేటు

**అమరచింత, మార్చి 26 ప్రభాతవార్త:** కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మోదీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర దేశంలో రాహుల్ గాంధీ ఆదరణ చూసి ఓర్వలేకనే బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా రాహుల్ గాంధీపై అనర్హతవేటు వేయడం దుర్మార్గమని పీసీసీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్, కాంగ్రెస్‌జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్ అన్నారు. ఆది వారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను అమరచింత బస్టాండ్ లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేస్తున్న మోదీ పాలనకు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించాలని వారు కోరారు. దేశంలో బీజేపీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయని ఆదాని, అంబానీలకు కొమ్ముకాస్తున్న మోదీ పాల నకు ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షుడు కె.జి.మహిందర్‌రెడ్డి, అరుణ్ కుమార్, కాంగ్రెస్



మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

యువజనసంఘం అధ్యక్షులు తులసిరాజు, పి.విష్ణు, లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్యామ్, కురుమన్న, హన్మంతు నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రకాశం, శ్రీధర్, మహి మూద్, నరసింహులు గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెక్కొండ మల్లేష్ డబుల్ హ్యాపీ

● గుడిసే చూసి చలించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

● వెంటనే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు



నెక్కొండ మల్లేష్ ఇంటి వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 26, ప్రభాతవార్త:** జడ్చర్ల మండలం లోని నెక్కొండ గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఓ శుభకార్యా నికి హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామంలో నిరుపేద అయిన మల్లేష్ ఇంటిని ఎమ్మెల్యే చలించిపోయారు. ఎండకువానకు ఇబ్బంది పడుతూ పూరి గుడిసేలో నివసిస్తున్న మల్లేష్ కుటుంబానికి భరోసానిచ్చారు. వెంటనే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే నిర్ణయంపై గ్రామస్తులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలి పారు. ఏండ్లుగా ఇబ్బందులుపడుతున్నా తమను ఎవరు ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ మన్యం గోవర్ధన్‌రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, నాయకులుశ్రీకాంత్, ఇమ్ము ఉన్నారు.

**కిషోర్‌కుమార్‌కు అభినందనలు:** ముదిరాజ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన మహబూబ్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్ కిషోర్‌కుమార్‌ను ఎమ్మె ల్యే లక్ష్మారెడ్డి సన్మానించారు. ఈ మేరకు ఆదివారం కిషోర్‌కుమార్ మర్యా దపూర్వంగా ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభ్యున్నతికి తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



కిషోర్‌కుమార్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## ధ్వజస్థంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి



**నవాబ్‌పేట, మార్చి 26 ప్రభాతవార్త:** నవాబ్‌పేట మండలంలోని భట్టోని పల్లి తండాలో నూతన ఆభయాంజనేయస్వామి వారి నూతన ధ్వజస్థంభ ప్రతిష్ట, కలశాభిషేకం కార్యక్రమంలో జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అభిమన్యు రెడ్డిని ఘనంగా శాలువా సత్కరించి వేద వాయిద్యాల మధ్య వేదపండితు లతో తండా వాసులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థాని క ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తండా వాసులు పాల్గొన్నారు.

## జిల్లా ముదిరాజ్ మహాసభ కార్యవర్గ సభ్యులుగా మాధవులు



మాధవులుకు నియామక పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్సీబండ ప్రకాష్

**కోయిల్‌కొండ, మార్చి 26 ప్రభాతవార్త :** జిల్లా ముదిరాజ్ మహాసభ కార్యవర్గ సభ్యులుగా మండలంలోని కొతలాబాద్‌కు చెందిన బి. మాధవులును నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ కొతలాబాద్ గ్రామానికి చెందిన బి. మాధవులుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన జిల్లా ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు బి. మాధవులు మాట్లాడుతూ ముదిరాజ్‌ల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ముదిరాజ్‌లంతా ఐక్యంగా ఉండి ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం నేతలు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మంత్రి



కాళ్ల నరసింహ కుటుంబ సభ్యులతో మంత్రి నిరంజన్‌రెడ్డి

**శ్రీరంగాపురం, మార్చి 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కాళ్ల నర సింహ గృహప్రవేశ కార్యక్రమానికి ఆదివారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఆయనకు వారి కుటుంబ సభ్యులు ఆహ్వానం పలికారు. మంత్రితో పాటు ఉమ్మడి మండల బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. కాళ్ల నరసింహ కుమారులు కాళ్ల నారాయణ, కాళ్ల ప్రభాకర్, కాళ్లవెంకటేష్, కాళ్ల రాఘవేంద్ర వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని మంత్రి ఎల్లవేళలా సుఖసంతోషాలతో, ఎల ప్పుడు కలిసిమెలసి ఉండాలని వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, పెబ్బేరు సింగిల్ విండో చైర్మెన్ కోదండరామిరెడ్డి, పెబ్బేరు మాజీ మార్కెట్ యార్డ చైర్మెన్ గౌని బుచ్చారెడ్డి, మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి, ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, గ్రామఅధ్యక్షుడు మహేష్‌గౌడ్, నాగరాల రాధాకృష్ణ, కో ఆప్షన్ ఆరిఫ్, బీఆర్ఎస్ నాయకులు కురుమయ్య, ఆర్.ఆనంద్ రాజు, బోలెద్దుల ఆంజనేయులు, గొడుగు సత్యనారాయణ, ఎండి సిరాజుద్దీన్, పరుశురాం యాదవ్, గుంటి వెంకటేష్ సాగర్, జలీల్, గుంటి కృష్ణయ్య, చింతలిబోడ బాలస్వామి, శటమోనిసూరయ్య, చంద్రయ్య, జూవిద్ పాల్గొన్నారు.

## అమరచింతలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కార్డ్ ప్రోగ్రాం



ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ ప్రోగ్రాంలో పాల్గొన్న వైద్య బృందం

**అమరచింత, మార్చి 26 ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసే కార్య క్రమం స్థానిక రజక వీధి, రాంనగర్, బసిపిరాళ్ల గేరి ప్రాంతాల్లో నిర్వ హించడం జరిగిందని కార్యక్రమ నిర్వాహకులు సత్యేంధర్ తెలిపారు. ఈ కార్డు ద్వారా ప్రభుత్వం రూ.5లక్షల వరకు పూర్తి ఉచిత వైద్య సాదుపా యం కుటుంబంలో అందరికి ప్రైవేట్, ప్రభుత్వ హాస్పిటల్ అందిచడం జరుగుతుంది. బారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వ సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నట్లు సీఎస్సీ సెంటర్ నిర్వాహకులు పృధ్వీ నాగలింగేశ్వర్ బృందం తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు తప్ప కుండా ఆయుష్మాన్ బారత్ కార్డు తీసుకొని ఉచిత వైద్య సదుపాయం పొందగలరనికోరారు. కార్యక్రమంలోఆయా వార్డులోనిపెద్దలు పాల్గొన్నారు.

## నేడు పాన్‌గల్‌కు ఎమ్మెల్యే రాక

**పాన్‌గల్, మార్చి 26 ప్రభాతవార్త:** నేడు పాన్‌గల్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, సంక్షేమ పథకాల పంపిణీ కార్య క్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రానున్నట్లు మం డల పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్ర మంలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మండల పరిధి లోని వాగాపూర్ గ్రామంలోనూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ భవ నాన్ని ప్రారంభించిరాయినిపల్లి గ్రామసర్పంచ్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొనన్నుట్లుఆయన తెలిపారు. కాగా మండలపరిధిలోని ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులుపాల్గొనాలని తెలిపారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుడు భగత్ సింగ్



భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళిఅర్పిస్తున్న దృశ్యం

**అమరచింత, మార్చి 26 ప్రభాతవార్త:** దేశ విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగానెంచిన అమరుడు భగత్ సింగ్ అని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి.కుతుబ్ కొనియాడారు. అమరచింత మండలంలో భగత్‌సింగ్ వర్ధంతి వారోత్సవాలను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ప్రాణ త్యాగం దేశంలె స్వాతంత్ర ఆకాంక్షను రగిలించే దేశ విముక్తికి కారణమైందని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వాల అవినీతి అన్యాయాలపై ప్రజలకు అండగా నిలిచి పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.మల్లేష్, అంజి, రాజు, విష్ణు పాల్గొన్నారు.

## ఘనంగా గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు వేడుకలు



**వనపర్తి టౌన్, మార్చి 26 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్ దగ్గర రామ్ చరణ్ యువత మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ హీరో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఒకరోజు ముం దుగా రక్తదాన కార్యక్రమం చేపట్టి అభిమానులు రక్తదానం నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ జరిపి తమ అభిమాన నటుడికి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ యువత జిల్లా అధ్యక్షుడు ముకుంద నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సామాజిక సేవా స్ఫూర్తి కలిగి సేవామార్గంలో నడుస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగాజీవితంలో ముందుకు సాగాలని, తద్వారా అందరు ఆదర్శప్రాయంగానిలవాలని యువ త రక్తదానం చేయడం వలన కలిగే ఉపయోగాలను అందరికి తెలియజే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామ్‌చరణ్ యువత జిల్లా అధ్యక్షుడు జి.బాలకృష్ణ, ఉపాధ్యక్షుడు నాగరాజు, చెర్రి యూత్ సభ్యులు సురేష్ యాదవ్, శేఖర్, రామకృష్ణ, చంద్రమౌళి, ఉత్తేజ్, ప్రకాష్, రమేష్, యువశక్తి ఫౌండేషన్ నరేష్, సంజీవ్, జానీ, చక్రి, నితిన్, రామ్, తదితరులు పాల్గొన్నారు.

## డ్యాన్స్ మాస్టర్‌కి డాక్టరేట్



డాక్టరేట్ అందుకున్న డ్యాన్స్ మాస్టర్ యశ్వంత్

**వనపర్తి టౌన్, మార్చి 26 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణానికి చెందిన డ్యాన్స్ మాస్టర్ కు అరుదైన గౌరవం దక్కింది. పుదుచ్చేరి లోని గ్లోబల్ హ్యూ మన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పెర్ఫా ర్మింగ్ ఆర్ట్స్ విభాగంలో యశ్వంత్ మాస్టర్ కి డాక్టరేట్ రావడం జరిగింది. ఈనెల 25న పుదు చ్చేరిలో డాక్టరేట్ తీసుకున్నట్లు యశ్వంత్ మాస్టర్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఒక డ్యాన్స్ మాస్టర్‌కి డాక్టరేట్ రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

## ఆడపిల్లలకు అండగా కళ్యాణలక్ష్మీ అనారోగ్య పరిస్థితుల్లో అండగా సీఎం సహాయ నిధి



**పెబ్బేరు, మార్చి 26 ప్రభాతవార్త:** ఆడపిల్లలకు అండగా కళ్యాణలక్ష్మీ నిలుస్తుం దని, ఆరోగ్య చికిత్సల కోసం ముఖ్యమంనరతి సమాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నా రు. ఆదివారం షాదీము బారక్, కళ్యాణలక్ష్మీ, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్య క్రమం నిర్వహించడం జరిగింది. పెబ్బేరు మండలం కొత్త సూగూరు గ్రామా నికి చెందిన దిగుల్ల పరమేశ్వరమ్మ, గుడిసె నారమ్మ, గొడుగు గంగమ్మ, దండు నాగమ్మ,గొడుగు అంజనమ్మ,పాకనాటి రాములమ్మ, ముంత నాగేశ్వరమ్మ 7మంది లబ్ది దారులకు రూ.1లక్ష116 కళ్యాణలక్ష్మీ చెక్కులు, వివిధ కారణాల వలన శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి గ్రామ సర్పంచ్ మంత్రి నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పవన్‌కుమార్ రూ.60వేలు,జనార్ధన్ రూ.15వేలు, పక్కీరయ్య రూ.12వేలు,విజయ్ భాస్కర్ రూ.15వేల సీఎం సహాయనిధి నుండి మంజూ రు చేయించిన చెక్కులను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.

## ఏప్రిల్ 25న కొల్లాపూర్‌లో మహనీయుల జాతర



**వీపనగండ్ల,మార్చి26 ప్రభాతవార్త:** తెలంగాణ దండోరా, తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 25న కొల్లాపూర్ లో మహ నీయుల జాతర నిర్వహిస్తున్నామని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసా ల రాము మాదిగ తెలిపారు. కొల్లాపూర్‌లోని స్థానిక తెలంగాణ దండోర కార్యాలయంలో తెలంగాణదండోర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాము లు మాదిగ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బొల్లె విష్ణు మాదిగ లతో కలిసి మీసాల రాము మాదిగ మాట్లాడుతూ ఘనంగా మహనీయుల జాతర నిర్వ హించి, నియోజకవర్గంలోని 7మండలాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ. మైనార్టీ అగ్ర వర్ణాల్లో ఉన్న పేదలను చైతన్యం చేసి ఏప్రిల్ నెలలో మహనీ యుల జాతర విజయవంతం చేస్తూ మహనీయుల త్యాగ ఫలాల గురించి వివరించాలని, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారులు అధ్యక్షులు కాటేపాక నరసింహ, తాలూకాఅధ్యక్షులు పోతుగంటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎల్లపోగే చందు,కార్యదర్శులు నరసింహ,జ్యోతి,చందు, దప్పు ఎల్లస్వామి, నాగరాజు, సలేశ్వరం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అజుర్ పవర్ కంపెనీ ఆధ్వర్యంలో నీటిశుద్ధి యంత్రాల ఏర్పాటు



**వెల్దండ, మార్చి 26 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాచూ ర్ తండాలో అజుర్ పవర్ కంపెనీ ఆధ్వర్యంలో దాదాపు రూ.5లక్షలు విలువ చేసే నీటి శుద్ధి యంత్రా లను ఆదివారం కంపెనీ ప్రతినిధు లు, తిమ్మినోనిపల్లి సర్పంచ్ రాంచంద్రారెడ్డి గ్రామస్తులతో కలిసి ప్రారంభిం చారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులకు శుద్ధినీటిని అందించేందుకు కంపెనీ ప్రతినిధులను సంప్రదించి నీటిశుద్ధి యంత్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు నీటిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్య క్రమంలో ఉప సర్పంచ్ చిన్ననాయక్, బీఆర్‌ఎస్ నాయకులు హరికిషన్,గ్రామస్తులుగోపాల్‌నాయక్,రామాజీనాయక్,పర్షనాయక్, భాషా నాయక్, హర్యానాయక్,సోమ్లు,పత్య, రెడ్యు,దేవులా, శ్రీనునాయక్ ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం



**వంగూరు, మార్చి 26 ప్రభాతవార్త:** వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో సీతరామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం భక్తుల మధ్య ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చరణలతో నిర్వహించిన హోమ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమమ్మ, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు లాలుయాదవ్, సాయిలు, శేఖర్, కుమార్, పర్వతాలు, దేవా, శ్రీకాత్, నిరంజన్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మోపతయ్య



**వంగూరు, మార్చి 26 ప్రభాతవార్త:** వంగూరు మండల కేంద్రానికి చెందిన నకినమోని పర్వతాలు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందు తూ శనివారం రాత్రి మృతి చెందా రు. మృతి చెందిన విషయం తెలుసుకున్న అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మోపతయ్య ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి టీడీపీ పార్టీ అన్ని వేళలా అండగా ఉండి ఆదుకుంటుంద న్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, చెన్నయ్య, శ్రీనివాస్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## గద్వాల పేరు జాతీయ స్థాయికి తీసుకెళ్లడం మన ప్రాంత ప్రజలందరికి గర్వకారణం



**గద్వాల ప్రతినిధి, మార్చి 26 ప్రభాతవార్త:** వినూత్న బోధనలతో ఇటీవల జాతీయ స్థాయికి ఎన్నికైన గద్వాల పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు రవి శంకర్‌ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్‌లు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ గద్వాల పేరునుజాతీయస్థాయికితీసుకెళ్లడం మనప్రాంత ప్రజ లందరికి గర్వకాణమని తెలిపారు. అనంతరం వినూత్న బోధనా పద్ధతి అయి న వర్చువల్ రియాలిటీ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా జీవశాస్త్ర బోధన అనే అంశాన్ని రవిశంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచి జాతీయ స్థాయికి ఎంపికవ్వడం హర్షించదగిన విషయమని రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, బిఆర్‌ఎస్ నాయకులు బిలకంటి రాము, భగీరథ వంశి, సార్వత్రిక విద్యాలయాల జిల్లా ఇంఛార్జివెంకటేశ్వర్‌రావు,జిల్లా సమన్వయ అధికారి హంపయ్య పాల్గొన్నారు.

## సుందరకాండ పారాయణం ప్రారంభం



**దేవరకద్ర,మార్చి 26 ప్రభాతవార్త:** జిల్లాలో పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం రెండు రోజుల సుందరకాండ పారాయణాన్ని ప్రారంభించారు. ఉగాది శరన్నవరాత్రి సందర్భంగా దేవస్థా నంలోని హనుమద్దాసుల మండపంలో హైద్రాబాద్‌కు చెందిన కవి శ్రేష్ట అవార్డు గ్రహిత వి.వేణుగోపాల్ ఈ పరాయణా న్ని పఠించారు. ఈ నెల 27న ఈ పారాయణం ముగుస్తుంది. ఈ పారా యణం ప్రారంభోత్స కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూ ధన్‌కుమార్, ఈఓ శ్రీనివాసరాజు, దేవ స్థానం ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య,పర్యవేక్షకుడు నిత్యానంద చారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు అభివృద్ధిలో ఎంతో ముందుకు..

**●నాలుగు ఏళ్ల పాలనను 20ఏళ్ల అభివృద్ధితో పోల్చుతున్నందుకు సంతోషంగా ఉంది : ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి**

**వీపనగండ్ల, మార్చి 26 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలం పుల్గర్‌చర్ల గ్రామంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఆనందంతో మహిళలు బొడ్డెమ్మ కొడుతూ ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. మహిళలతో కలిసి ఎమ్మెల్యే సరదాగా బొడ్డెమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ లను అడ్డగోలుగా మాట్లాడితే ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. 4సంవత్సరాల పరిపాలనలో రెండు సంవత్సరాలు కరోనా వల్ల ఇబ్బంది పడ్డాం, కానీ కొందరు 18, 20 సంవత్సరాల పరిపా లనతో పోల్చుతున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. 18 సంవత్సరాల అభివృద్ధిని 4ఏళ్ల తో పోల్చినప్పుడే మనం విజయం సాధించామని గత నాయకుల పరిపానలలో కంటే నేడు అభివృద్ధిలో ఎంతో ముందుకు దూసు కుపోతున్నామని అన్నారు. పాన్‌గల్, వీపనగండ్ల, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి



బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

మండలాలకు మండల కాంప్లెక్స్ భవనాలను మంజూరు చేసుకున్నామని, కోడేరు, పాన్‌గల్, వీపనగండ్ల మండల కేంద్రాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్నామని ఆయన తెలిపారు. సోమశిల సిద్ధేశ్వర వంతెన, జాతీ య రహదారిచ హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయ్యిందని తెలి పారు. పుల్గర్‌చర్ల నుండి శ్రీరంగాపూర్ వరకు రూ.5కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభమ వుతాయనిఎమ్మెల్యే తెలిపారు. పుల్గర్‌చర్ల గ్రామంలో దాదాపు రూ.60 లక్షల తో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు, ఫార్మేషన్ రోడ్లు వేసామని అన్నారు. గ్రామ అభి వృదికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని, మహిళా సంఘ భవనానికిచ హమాలీ సంఘ భవనాన్ని మంజూరు చేస్తామని అన్నారు. సాగునీటి కష్టాలు లేకుండా కాల్వలలో జమ్ము తీయిస్తానని రైతులకు ఎమ్మె ల్యే భరోసా ఇచ్చారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభి వృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, రగామ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరాయిపల్లిలో ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు

**●వందలాదిగా తరలివచ్చిన భక్తులు ●గ్రామంలో పండుగ వాతావరణం..**



బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేస్తున్న బ్రాహ్మణులు, గ్రామస్థులు



బొడ్రాయికి నిండుకుండ నీటితో అభిషేకాలు చేస్తున్న మహిళలు

**పెద్దమందడి,మార్చి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వీరాయి పల్లి గ్రామంలో శనివారం నుండి శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయలక్ష్మణ సహిత నాభిశీల(బొడ్రాయి) మహాగణపతి, నందీశ్వర ప్రతిష్ట మహో త్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 25నుండి27వ తేదీ వరకు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వమించడం జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు. ఆదివారం సాయంత్రం బొడ్రాయి ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉద యం బొడ్రాయికి మహిళలు ప్రత్యేక పూజలు చేసి నిండుకుండ నీటితో అభిషేకాలు నిర్వహించారు. శనివారం ఉదయం 11.30గంటలకు మహాగణపతొ పూజతో ప్రారంభమై ఆదివారం ఉదయం 9.30గంటల నుండి ఆవాహిత దేవతా పూజలు, హోమాలు ధాన్యదివాసం, ఊరే గింపు, ప్రదోశ పూజలు మంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. సోమవారం ఉదయం 8గంటల నుండి ప్రతిష్ట హోమాలు, మహాన్నవనయంత్ర ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సోమవారం మధ్యాహ్నం 1గంట నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, దేవాలయ ప్రతిష్ట మహోత్సవ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి గ్రామానికి చెందిన అన్ని కులాల బంధుమిత్రులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంలో భక్తు సందడి నెలకొంది. పండుగ వాతావరణం చోటుచేసుకుంది. వీరాయిపల్లి మొత్తంకూడా భక్తి పరవ శ్యంతో పులకించిపోయింది. బ్రాహ్మణుల వేదమంత్రాలతో పూజా, హోమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

### మండలంలో మూడు పంచాయతీలు

# జిల్లాస్థాయిలో జాతీయ పురస్కార అవార్డులకు ఎంపిక

**ఇటిక్యాల, మార్చి 26 ప్రభాతవార్త:** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే స్థానిక సర్పంచ్‌లు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో విడుదలయ్యే నిధులతో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ వల్లరు క్రాంతి, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యేలు కృష్ణ మోహన్‌రెడ్డి,అబ్రహం, జడ్పీసీఈఓ విజయ్‌నాయక్‌లు అన్నారు. జాతీ య ఉత్తమ పంచాయతీ అవార్డుల మహోత్సవం కార్యక్రమంలో భాగం గా ఇటిక్యాల మండల పరిధిలోని షాబాద్, కొండేర్, శనగపల్లి గ్రామ పంచాయతీలు జిల్లా స్థాయిలో9 వివిధ అంశాలపై ఉత్తమ గ్రామ పంచా యతీలుగా అవార్డులకు ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి,జడ్పీ ఛైర్‌పర్సన్‌సరిత,ఎమ్మెల్యేలుకృష్ణమో హన్‌రెడ్డి, అబ్రహం, జిల్లా పరిషత్ సీఈఓ విజయనాయక్, ఇతర శాఖల అధి కారుల సారథ్యంలో జాతీయ ఉత్తమ పంచాయతీ పురస్కార్ అవార్డు లను అందజేశారు. తొమ్మిది అంశాల వారిగా గ్రామంలో 1 పేదరికం లేని మెరుగైన జీవనోపాధి,ఆరోగ్యకరమైన పంచాయతీ, పిల్లల స్నేహ పూర్వక పంచాయతీ, సరిపడా తాగునీటి పంచాయతీ, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ, స్వయం సమృద్ధమైన మౌలిక సదుపాయాలు, సామాజిక భద్రత కలిగిన పంచాయతీలు, మంచి పాలనతో పంచాయతీ, మహిళా స్నేహపూర్వక పంచాయతీ,ఇలా తొమ్మిది అంశాలపై నిర్వహించిన సర్వే నివేదికలో మండల పరిధిలోని మూడు గ్రామ పంచాయతీలు ఉత్తమ పంచాయతీలుగా జాతీయ పంచాయతీ పురస్కార్ అవార్డులకు ఎంపి



పురస్కార్ అవార్డును సర్పంచ్, కార్యదర్శికి అందజేసిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేలు

కైనట్లు సర్పంచ్‌లు,అధికారులు గ్రామాలలోని ఆయా శాఖల అధికారుల సహకారంతో పని చేసినందువల్ల అవార్డులు పొందినట్లు ఎంపిడిఓ రాఘవ,ఎంపిఓ బాస్కర్ యాదవ్‌లు తెలిపారు. పల్లె ప్రకృతి ద్వారా గ్రామాలలో సకల వసతుల సౌకర్యాలు కల్పించడం వంటి పనులు చేపట్టగా పంచాయతీలు అభివృద్ధి చెందుతుండడంతో 2023 సంవత్స రంలో జిల్లాస్థాయిలో మండల పరిధిలోని ఆరోగ్యకరమైన పంచాయతీగా షాబాద,గ్రామ పంచాయతీ నిలువగా గ్రామ సర్పంచ్ రాజమ్మ, పంచా యతీ కార్యదర్శి శివకుమార్, అదేవిధంగా మంచి సుపరిపాలన గ్రామ పంచాయతీగా కొండేరు గ్రామం నిలవగా సర్పంచ్ ఈరన్న, పంచాయతీ కార్యదర్శిమస్తాన్ వలిని అలాగే సరిపడా తాగునీటి సౌకర్యంగా శనగపల్లి పంచాయతీ నిల్వగాసర్పంచ్ పావని, పంచాయతీ పురస్కార్ అవార్డుల ను వారికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను, పంచాయతీ కార్యదర్శులను శాలువా మెమెంటోతో ఘనంగా సత్కరించారు.

# 10వ రోజు జనసంద్రంతో కదిలిన నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర

**గద్వాల ప్రతినిధి, మార్చి 26 ప్రభాతవార్త:** మండలంలోని గొంగళ్ల రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో 10వ రోజు కొనసాగిన నడిగడ్డ ఆత్మగౌరవ పాద యాత్ర ఆదివారంఉదయం గద్వాల మండలం పూడూరు నుండి, ఎర్రవల్లి, వీరాపురం,జమ్మిచెడు గ్రామం వరకు కొనసాగింది. మధ్యాహ్నం భోజన విరామం తర్వాత సాయంత్రం గద్వాల జిల్లా కేంద్రం మీదుగా పాత బస్టాండ్ నుండి శెట్టిఆత్మకూర్ వరకు పాదయాత్ర చేరుకుంది. అలాగే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఇటుకబట్టి కూలీలతో రంజిత్‌కుమార్ వారితో మాట్లాడుతూ వారితోపాటు కాసేపు ఇటుకలను తయారు చేశారు. వీరాపురం గ్రామా నికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్‌కు గ్రామస్తులు, మహిళామణులు పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. జమ్మిచెడు గ్రామంలో మహిళలు ప్రత్యేకంగాహారతు లుపట్టి గొంగళ్ల రంజిత్ కుమా ర్‌కు వీరతిలకం దిద్ది ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ పాదయాత్రలో మార్లబీడు, ఆరగిద్ద ఇతర గ్రామాల ప్రజలుపాల్గొని నడి గడ్డ ఆత్మగౌరవ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బిసి మైనార్టీ పేద వర్గాలను చైతన్యం చేయడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తామని అన్నారు. ఈప్రాంతంలో గద్వాలకోటపైన బహుజన జెండా ఎగురవేయ



పాదయాత్రలో గొంగళ్ల రంజిత్‌కుమార్

డానికి బహుజనులందరు ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని రాబోయే రోజుల్లో మన భవిష్యత్తు కొరకు నడిగడ్డ ప్రాంతంలో గద్వాల నియోజకవర్గంలో మార్పు రాష్ట్ర నలుమూల తెలిసేలా ఒక చరిత్ర లో నిలవాలని కోరారు. కార్యక్రంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,శ్రీనివాస్,ఎర్ర శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి లవన్న, వీరేష్, నాగేష్,అవనిశ్రీ, వామన్‌పల్లి, రంగస్వామి, పరశురాముడు, ధరూర్‌మండల అధ్యక్షులునెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, ఆంజనేయులు,కెటిదొడ్డి మండల నాయకులుఅంజి, భీమన్‌గౌడ్, ఏసు, ఉపెంద్ర,ఎల్లేష్, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు,ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో హాత్ సే హాత్ జోడో యాత్ర

**కల్వకుర్తి, మార్చి 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం వెంకటాపూర్ గ్రాహంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు అనిల్‌గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నం బురి ఇస్తారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి హజరై మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం కమిషన్‌లు దండుకునే పథకాలు ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని, దేశాన్ని అప్పుల మయం చేసి దోచు కుంటున్నారని విమర్శించారు. వెంకటాపూర్ గ్రామంలో ఒక్కటంటే ఒక్కటి కూడా డబుల్ బెడ్‌రూం ఇండ్లు, దళిత బంధు, దళితులకు మూడు ఎకరాల భూమికి రాలేదని దుయ్యబట్టారు. కేవలం ఆ పథకా లను ఎరగా చూయించి ఓట్లు దండుకునే కార్యక్రమాన్ని బీఆర్‌ఎస్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తున్న దృశ్యం

శ్రీకారం చుట్టిందని విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఘనమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకు ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి గడపగడపకు కరపత్రాల పంపిణీ చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మల్లెపల్లిజగన్, చంద్రకాంత్‌రెడ్డి, రవికాంత్‌గౌడ్, మహేష్, బాలరాజు, జంగయ్యగౌడ్, సంతోష్‌కుమార్, జైపాల్‌రెడ్డి, నరేష్, సతీష్, ఐలెన్, జంగయ్య, అజయ్‌కుమార్, అనిల్‌కుమార్, ఇర్ఫాన్, శంకర్, కురుమూర్తి, శంకర్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## సీపీఎం జన చైతన్యయాత్రకు మద్దతు

-రౌండ్ టేబుల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, మార్చి 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ భవనంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆంజనేయులు అధ్యక్షతన బీజేపీయేతర రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలతో కలిసి సీపీఎం పార్టీ ఆధ్వ ర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో చేపట్టిన బీజేపీ మతోన్మోద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ మత సామరస్యం, ప్రజాస్వా మ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఎం జన చైతన్య యాత్ర ఈ నెల 28 సాయంత్రం 7గంటలకు విచ్చేస్తోందని, లౌకిక వాదులు ప్రజాస్వామ్య వాదుల ందరు పాల్గొని మద్దతు తెలుపాలన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందని, అనేక రాష్ట్రాల్లో డబ్బులతో ఎమ్మెల్యేలను కొని ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చడం, రాష్ట్రాల హక్కులను హరించే కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి,షాహేద్,బ్రహ్మం,దేవీలాల్‌చౌహన్, గోపాల్, విజయ్‌గౌడ్, చిన్న,జగన్,మల్లయ్య,ఆంజనేయులు,శ్రీకాంత్‌రెడ్డి,సైదులు,రాజు, బాలస్వామి తదితరులు ఉన్నారు.

## కల్యాణం.. కమనీయం



కల్యాణోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యేలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 26 ప్రభాతవార్త:** తిమ్మాజిపేట మండలం అవంచ గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా గ్రామంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణోత్స వానికి ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళ్యాణ వేధికను పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఆలయ మూల విరాట్‌ను నూతన వస్త్రాలతో అలంకరించి కళ్యాణ ఘట్టను కొనసాగించారు. స్వామి వారికి కళ్యాణ తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమ ర్పించారు. వేద పండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారికి అభిషేకం,అలంకరణతో పాటు వేదమంత్రోచ్చరణల మధ్య దాదాపు 2గంటల పాటుస్వామి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వ హించారు. కళ్యాణోత్సావానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యా ణాన్ని కనులారా వీక్షించారు. కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యేలు మర్రి జనార్ధ న్‌రెడ్డి,లక్ష్మారెడ్డిలుప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్ర మంలో భక్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవాలు



**కల్వకుర్తి, మార్చి 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ పున: ప్రతిష్ట మహో త్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం రథో త్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరై రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని రథోత్సవాన్ని లాగారు. గ్రామంలోని పుర వీధుల గుండా రథోత్సవాన్ని తిప్పుతు భక్తులు వెంకటేశ్వరస్వామి నామ జపం చేశారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, సర ంచ్ సునిత వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ దేశం పుల్లారెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్‌లు దేశం అల్వాల్‌రెడ్డి, కృష్ణయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, రైతు సమన్వయసమితి అధ్యక్షులు కృష్ణారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ మదన్మోహ న్‌రావు, గ్రామస్తులు అశోక్, పురం రాంరెడ్డి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

## కిరాణం దుకాణంలో చోరీ: కేసు నమోదు

**తెల్కపల్లి, మార్చి 26 ప్రభాతవార్త:** కిరాణం దుకాణంలో చోరీ చేసిన సంఘ టన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎఎస్సై అంజయ్య అందించిన వివరాలు ప్రకారం మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ చౌరస్తా సమీపంలోని సాయి కిరాణం దుకాణంలో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు దుకాణం తాళాలు పగులకొట్టి కౌంటర్‌లో ఉంచిన రూ. 25 వేల నగదు, విలువైన సిగరెట్లు ఎత్తుకెళ్లినట్లు వారు తెలిపారు. కిరాణం దుకాణం యజ మాని సాయిప్రసాద్ ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై అంజయ్య తెలిపారు.

## ఇంటింటికి కరపత్రాల పంపిణీ



**పదర,మార్చి 26 ప్రభాతవార్త:** రాష్ట్ర టిడిపి అధ్య క్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశం మేరకు ఆదివారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అచ్చంపేట నియోజకవర్గం ఇంచార్జి డా.టిమోపతయ్య ఆధ్వ ర్యంలో అచ్చంపేట నియోజకవర్గం పదర మండ లంలో ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపణీ చేశారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరు గుతూ తెలుగదేశం హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు తెలియజేశారు. ఈసందర్భంగా 50 మంది యువకులు, మహిళామణులు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం స్వీకరించారు. కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గం ఇంఛార్జి డా.టి.మోపతయ్య, నాయకులు బొడ్డు రాజయ్య, వెంకటరమణ, ఆర్.కాశన్న,మల్లేష్‌ముదిరాజ్,పద్దూరి సీనయ్యగౌడ్, కె. యాదయ్య గుప్తా, జోగు అంజయ్య, జిల్లా శ్రీనివాసులు, పరపటి అంజి, కనికటి వెంకటయ్య, కుమార్, పరమేష్, నిరంజన్, బాబు, అశోక్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.